కేటీఆర్ ను
కలిసిన నేతలు
04

వడ్డీ వ్యాపారులు
ప్రజలను వేధిస్తే
కఠిన చర్యలు
ఐజీ ఏవీ రంగనాథ్ 04

www.aksharadarbar.com
సోమవారం 15, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :63 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

ఇదేమి తీరు..?

అక్రమార్జన కోసం అసాంఘిక శక్తులకు పోలీసుల ప్రోత్సాహం

తెలంగాణ పోలీసులకు దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. శాంతి భద్రతల నిర్వహణలో నెంబర్ వన్ గా ప్రశంసలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు పోలీసులు తీరు ఇక్కడ తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రధానంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన భూపాలపల్లి జిల్లాలో ఇటీవలికాలంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చుతున్నట్లు కనబడుతుంది. తమ స్వప్రయోజనాల కోసం కొందరు శాఖకు మచ్చతెచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఓ పోలీస్ స్టేషన్ లో ప్రైవేటు వ్యక్తి బర్త్ డే వేడుకలు జరుపుకోవడం, స్వయంగా సబ్ ఇన్ స్పెక్టర్ తమ సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఘటన ఇంకా మర్చిపోకముందే తాజాగా ఈ జిల్లాలోని మరో పోలీస్ స్టేషన్ లో ఏకంగా ఓ ప్రజా ప్రతినిధి భర్త, అధికార పార్టీ నేత సినిమా పాటతో డాన్స్ చేయడం సంచలనం సృష్టించింది. పోలీస్ స్టేషన్ ను ఒక క్లబ్ గా మార్చుకున్న ఆయన డాన్స్ ను విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది ప్రోత్సహించడం కూడా పోలీస్ శాఖలో కలకలం రేపింది. 'మన్మధుడా' అంటూ శ్రీనివాసుడు ఠాణాలో చేసిన డ్యాన్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. దీంతో ఇక్కడ కొందరు పోలీసుల తీరు మరోసారి తెరపైకి వచ్చింది. ఈ శాఖలోని కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది కాసుల సేకరణే తమ కర్తవ్యంగా వ్యవహరిస్తుండటం చర్చనీయాంశమైంది. ఈ జిల్లాలోని కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నారు. ఇసుక, బియ్యం మాఫియాలకు దన్నుగా నిలుస్తున్నారు. అక్రమంగా ఇసుక, పీడీఎస్ రైస్ తరలింపులో తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఫలితంగా ఇల్లీగల్ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలా వ్యవహరిస్తూ తమ జేబులు నింపుకుంటున్న కొందరు పోలీసుల తీరు తాజా పరిణామాలతో హాట్ టాపిక్ గా మారింది.

– అక్షర దర్బార్, నిఘావిభాగం

పట్టుబడిన పీడీఎస్ రైస్

- మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఓ జెడ్పీటీసీ భర్త డ్యాన్స్
- 'మన్మధుడా' పాటకు స్టెప్పులేసిన శ్రీనివాసుడికి స్టేషన్ సిబ్బంది ఎంకరేజ్
- ఇటీవల మొగుళ్లపల్లి ఠాణాలో ఓ ప్రైవేట్ వ్యక్తి జన్మదిన వేడుకలు
- కొద్దిరోజుల క్రితం కాటారం జంక్షన్ లో ఓ పార్టీ నేత రోడ్డుపైనే బర్త్ డే సంబురాలు
- ఇదే సమయంలో తెరపైకి వచ్చిన పోలీసుల పనితీరు
- అక్రమ ఇసుక, పీడీఎస్ రైస్ మాఫియాలకు హెల్ప్
- భూపాలపల్లి జిల్లాలో చర్చనీయాంశమైన కొందరు పోలీసుల వ్యవహారం

02

ఠాణాలో నేత డాన్స్ పై సీరియస్

ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ పై వేటు

- హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్
- ఎస్సై వీఆర్ కు బదిలీ

ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు

లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్సై, డిపో మేనేజర్

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కాటారం మండలంలో మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా కోసం పొలాల మధ్య వేసిన రోడ్డు

- మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో ఓ జెడ్పీటీసీ భర్త డ్యాన్స్
- 'మన్మదుడా' పాటకు స్టెప్పులేసిన శ్రీనివాసుడికి స్టేషన్ సిబ్బంది ఎంకరేజ్
- ఇటీవల మొగుళ్ళపల్లి ఠాణాలో ఓ ప్రైవేట్ వ్యక్తి జన్మదిన వేడుకలు
- కొద్దిరోజుల క్రితం కాటారం జంక్షన్ లో ఓ పార్టీ నేత రోడ్డుపైనే బర్త్ డే సంబురాలు
- ఇదే సమయంలో తెరపైకి వచ్చిన పోలీసుల పనితీరు
- అక్రమార్జన కోసం అసాంఘిక శక్తులకు ప్రోత్సాహం
- అక్రమ ఇసుక, పీడీఎస్ రైస్ మాఫియాలకు హెల్ప్
- భూపాలపల్లి జిల్లాలో చర్చనీయమైన కొందరు పోలీసుల వ్యవహారం

హావ్వా.. ఇదేమి తీరు..?

అక్షర దర్బార్, నిఘా విభాగం:

తెలంగాణ పోలీసులకు దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. శాంతి భద్రతల నిర్వహణలో నెంబర్ వన్ గా ప్రశంసలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు పోలీసులు తీరు ఇక్కడ తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ప్రధానంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన భూపాలపల్లి జిల్లాలో ఇటీవలి కాలంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు పోలీసు శాఖ ప్రతిష్టను దిగజర్చుతున్నట్లు కనబడుతుంది. తమ స్వప్రయోజనాల కోసం కొందరు శాఖకు మచ్చ తెచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఓ పోలీస్ స్టేషన్ లో ప్రైవేటు వ్యక్తి బర్త్ డే వేడుకలు జరుపుకోవడం, స్వయంగా సబ్ ఇన్ స్పెక్టర్ తమ సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఘటన ఇంకా మర్చిపోకముందే తాజాగా ఈ జిల్లాలోని మరో పోలీస్ స్టేషన్ లో ఏకంగా ఓ ప్రజా ప్రతినిధి భర్త, అధికార పార్టీ నేత సినిమా పాటతో డాన్స్ చేయడం సంచలనం సృష్టించింది. పోలీస్ స్టేషన్ ను ఒక క్లబ్ గా మార్చుకున్న ఆయన డాన్స్ ను విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బంది ప్రోత్సహించడం కూడా పోలీస్ శాఖలో కలకలం రేపింది. 'మన్మధుడా' అంటూ శ్రీనివాసుడు ఠాణాలో చేసిన డ్యాన్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది.

దీంతో ఇక్కడ కొందరు పోలీసుల తీరు మరోసారి తెరపైకి వచ్చింది. ఈ శాఖలోని కొందరు పోలీస్ అధికారులు, సిబ్బంది కాసుల సేకరణే తమ కర్తవ్యంగా వ్యవహరిస్తుండటం చర్చనీయాంశమైంది. ఈ జిల్లాలోని కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నారు. ఇసుక, బియ్యం మాఫియాలకు దన్నుగా నిలుస్తున్నారు. అక్రమంగా ఇసుక, పీడీఎస్ రైస్ తరలింపులో తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఫలితంగా ఇల్లీగల్ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలా వ్యవహరిస్తూ తమ జేబులు నింపుకుంటున్న కొందరు పోలీసుల తీరు తాజా పరిణామాలతో హాట్ టాపిక్ గా మారింది.

మహదేవ్ పూర్ ఠాణాలో కాంగ్రెస్ నేత డ్యాన్స్..

అధికార పార్టీకి చెందిన భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ జడ్పీటీసీ సభ్యురాలు గుడాల అరుణ భర్త శ్రీనివాస్ సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్లో డ్యాన్సులు చేసిన వీడియో వైరల్అయింది. నాగార్జున నటించిన 'నేనున్నాను' సినిమాలోని 'నన్నేలు మన్మధుడా' అనే పాటకు పోలీస్ స్టేషన్ లోనే ఆయన డ్యాన్సు చేస్తుండగా, స్టేషన్లోని కానిస్టేబుళ్లు ఎంకరేజ్ చేస్తున్న వీడియో నెట్టింట హల్చల్ చేసింది. పోలీస్ స్టేషన్ను డ్యాన్స్ క్లబ్గా మార్చారంటూ నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. శ్రీనివాస్ ఉదయం వాకింగ్ వెళ్లి వస్తూ నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి అక్కడ ఉన్న కానిస్టేబుళ్లను పలకరించారు. ఇటీవల శ్రీనివాస్ డ్యాన్స్ చేసిన సంఘటనను ఉదాహరిస్తూ మీరు చాలా బాగా చేస్తారంటూ చెప్పడంతో పాటు ఓ పాటను కానిస్టేబుల్ మొబైల్లో ప్లే చేయడంతో డ్యాన్స్ మొదలు పెట్టాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో బయటకు రావడంతో పోలీసుల తీరు.. జడ్పీటీసీ భర్తపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై శ్రీనివాస్స్పందిస్తూ డ్యాన్స్ కూడా ఒక ఎక్సర్ సైజ్ అని, చనువుగా ఉండే కానిస్టేబుళ్లకు చేసి చూపపానని అన్నారు. ఆ వీడియోను కూడా తానే ఒక గ్రూపులో పోస్టు చేయగా, దీనిని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని సమర్థించుకున్నారు. అయితే పోలీస్ అధికారులు మాత్రం ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిసింది.

అంతకుముందు మొగుళ్ళపల్లి స్టేషన్ లో...

ఇటీవల ఇదే జిల్లాలోని మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఓ ప్రైవేటు వ్యక్తి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. సదరు వ్యక్తి స్నేహితులతో పాటు సబ్ ఇన్ స్పెక్టర్ మాధవ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. ఒక పోలీసు స్టేషన్ లో బయటి వ్యక్తి జన్మదిన వేడుకలు జరుపుకోవడం, ఎస్సై సహా పోలీస్ సిబ్బంది వేడుకల్లో పాల్గొనడాన్ని పోలీసు ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకున్నారు. విచారణ జరిపి నివేదిక అందగానే సబ్ ఇన్ స్పెక్టర్ మాధవ్ పై బదిలీ వేటు వేశారు. ఈ ఘటన పోలీసు శాఖలో కలకలం రేపింది. జిల్లా ప్రజలు ఇది మర్చిపోకముందే తాజాగా మహదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ ఘటన చోటు చేసుకోవడం కొందరు పోలీసుల తీరుపై చర్చకు దారితీసింది.

పట్టుబడిన పీడీఎస్ బియ్యం

మానేరు వాగు

మరికొన్ని ఆరోపణలు...

కొద్దిరోజుల క్రితం మహాదేవపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న నిఘా విభాగానికి చెందిన ఓ కానిస్టేబుల్ మద్యం సేవించే వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. బెంగులూరు శివారు ప్రాంతంలోని ఓ బహిరంగ ప్రదేశంలో కల్లు సేవిస్తూ ఆయన కనపడటం స్థానికులను విస్మయపరిచింది. పేకాట, కోడిపందాల స్థావరాలు, బెల్టు షాపుల నిర్వాహకులు, వన్యప్రాణుల మాంసం విక్రయదారుల నుంచి పోలీసులు కొందరు ముడుపులు తీసుకుని వారిని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పక్కా సమాచారంతో పోలీసు అధికారులు దాడులకు బయలుదేరితే సమాచారాన్ని సిబ్బందిలో కొందరు ముందుగానే వారికి తెలియజేస్తున్నారనేది ప్రచారంలో ఉంది. ఇటీవల ఓ అడవి జంతువు మాంసం విక్రయాన్ని అడ్డుకున్న కానిస్టేబుళ్లు నేరస్తులను వదిలేసి ఇతరులను కేసులో ఇరికించారనే వార్తలు కూడా వెలువడ్డాయి.

అక్రమ ఇసుక రవాణాకు అండగా...

అక్రమ ఇసుక రవాణాకు పోలీస్ శాఖలోని కొందరు తమ వంతు సహకారం అందిస్తున్నారు. మానేరుతో పాటు వాగుల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులకు ముందుగా కుదుర్చుకున్న అవగాహనతో దన్నుగా నిలుస్తున్నారు. కాటారం మండలంలోని విలాసాగర్ వరకు మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా కోసం కొందరు పొలాల మధ్య రహదారిని సిద్ధం చేసి ఇసుకను తరలిస్తున్నారు. మానేరు సమీపంలోని ఓ గ్రామం పరిసరాల్లో డంపును కూడా ఏర్పాటు చేసి మానేరు ఇసుకను నిల్వ చేయడం ద్వారా అమ్మకాలు దర్జాగా సాగిస్తున్నారు. వీరి అక్రమ దందాకు పోలీసు శాఖలోని కొందరి హెల్ప్ ఉన్నట్లు తెలిసింది. టేకుమట్ల, చిట్యాల మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆటవీ ప్రాంతంలోనూ పోలీసు శాఖలోని కొందరిపై ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

పీడీఎస్ రైస్ దందా..

భూపాలపల్లి జిల్లా మీదుగా పీడీఎస్ రైస్ అక్రమంగా మహారాష్ట్రకు తరలిపోతుంది. జిల్లా మధ్యలో గల 363సీ జాతీయ రహదారి మీదుగా కాళేశ్వరం నుంచి రాష్ట్ర సరిహద్దులను దాటి పొరుగున ఉన్న మహారాష్ట్రలోని సిరొంచకు తెలంగాణ జిల్లాల నుంచి పీడీఎస్ బియ్యం చేరుతుంది జాతీయ రహదారి మీదుగా పీడీఎస్ రైస్ అక్రమంగా తరలిపోతున్నా పోలీసులు చూసి సూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో అక్రమంగా తరలిపోతున్న పీడీఎస్ రైసును జనం పట్టుకుని పోలీసులకు అప్పజెప్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల కొందరు పట్టించిన పీడీఎస్ రైస్ వ్యాను ఒకటి భూపాలపల్లి పోలీసు స్టేషన్ వద్దకు చేరిన తర్వాత మాయం కావడంపై తీవ్ర చర్చ జరిగింది. కొద్ది రోజుల క్రితం అక్రమ రవాణా జరుగుతున్న పీడీఎస్ రైస్ కాళేశ్వరం వద్ద కూడా పట్టుబడింది. ఈ జిల్లాలో పీడీఎస్ రైస్ దందా నిర్వహిస్తున్న వ్యాపారులు తమకు సహకరిస్తున్న పోలీసులకు నెలనెలా పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పిస్తున్నారనేది ప్రచారంలో ఉంది.

నేడు కాంగ్రెస్ సన్నాహక సమావేశం

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రేపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశము నిర్వహించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, పార్లమెంటు నియోజకవర్గం బాధ్యులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ జాతీయ రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఎమ్మెల్యే తెలిపారు.

తాగునీటి సమస్యలు రావొద్దు..

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, మల్హర్ : మండుతున్న ఎండల నేపథ్యంలో పల్లెల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మండలంలోని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండలంలోని వల్లెంకుంట గ్రామాన్ని ఎంపీవో విక్రమ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా త్రాగునీటి సమస్యలు రాకుండా, ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించాలన్నారు. అనంతరం కేడీసీఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నర్సంపేట డివిజన్ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి

ప్రధాన కార్యదర్శి పెండ్యాల మధు ముదిరాజ్

ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశం పరిష్కరించాలి

మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్

అక్షర దర్బార్, నర్సంపేట టౌన్ : ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ముదిరాజుల రిజర్వేషన్ అంశం పరిష్కరించాలని మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నర్సంపేట పట్టణంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నర్సంపేట డివిజన్ కమిటీతో పాటు అన్ని మండలాల బాధ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సంపేట డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా పెండ్యాల యాదగిరి ముదిరాజ్(నర్సంపేట టౌన్), ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల మధు ముదిరాజ్(నర్సంపేట రూరల్), గౌరవ అధ్యక్షుడిగా పిట్టల కుమారస్వామి ముదిరాజ్(చెన్నారావుపేట), ఉపాధ్యక్షులుగా దోని చేరాలు (నర్సంపేట). దండు శ్రీను(తిమ్మంపేట), హంస వెంకటేశ్వర్లు (చెన్నారావుపేట), సంయుక్త కార్యదర్శులుగా సింగారపు భాస్కర్(నెక్కొండ), ఎలబోయిన రాజు(నల్లబెల్లి), చెలకపల్లి యాకయ్య (ఖానాపూర్), కార్యవర్గ సభ్యులు గాదండు కరుణాకర్(దుగ్గొండి), మొద్దు వేణు(నర్సంపేట), గిన్నెరాజు(తిమ్మంపేట), నిమ్మనబోయిన రమేష్ (చెన్నారావుపేట), గౌరబోయిన ముకేష్ (నల్లబెల్లి), గంగరబోయిన నిరంజన్(దుగ్గొండి) ని నియమించారు.

పల్లెల్లో జోరుగా బెల్టు దందా..!

- కోడ్ ఉన్నా ఆగని మద్యం అమ్మకాలు
- సిండికేట్ గా మారిన బెల్టు షాపు నిర్వాహకులు
- నిద్రావస్థలో సంబంధిత అధికారులు

అక్షర దర్బార్,రేగొండ : పల్లెల్లో బెల్టు దందా జోరుగా సాగుతోంది. ఓవైపు ఎన్నికల కోడ్అమలులో ఉన్నప్పటికీ..మద్యం విక్రయాలకు అడ్డుకట్ట పడటంలేదు. వైన్స్ షాపు యజమానులు సిండికేట్ గా మారి మద్యాన్ని బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు. దీంతో పల్లెల్లో కొందరు వ్యాపారులు కిరాణా దుకాణాలు, చిన్నపాటి డబ్బాలను అడ్డాగా ఏర్పాటు చేసుకుని, మూడు పుల్లాటిళ్లు..ఆరు బీర్లు అన్న చందంగా బెల్టు దందా సాగిస్తున్నారు. కొందరు ఎన్నికల కోడ్నాకుతో మరింత ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ, సొమ్ము చేసుకుంటున్నారు. వైన్స్ షాపుల్లో ఎంత అడిగితే అంత మద్యం బెల్టుషాపుల వారికి విక్రయించడంతో పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. ఉమ్మడి రేగొండ మండలంలో 37 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో బెల్టుషాపులు విచ్చలవిడిగా వెలిశాయి. వీటికి రేగొండ మండలంలో 3 వైన్స్ షాపులు, గోరికొత్త పల్లి మండలంలో 1 వైన్షాపు ఉండగా యజమానులు సిండికేట్ గా మారి నాలు గింటిలో రెండింటిని సిండికేట్ గా మార్చి మద్యాన్ని బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు.సామాన్య ప్రజలు ఈ సిండికేట్ షాపుల్లోకి మద్యానికి వెళితే ఈ షాపుల్లో మద్యం బెల్టు షాపులకు మాత్రమే అని ఇక్కడ ఏ సరుకు అమ్మరని తెగేసి చెప్తున్నారు.

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన..

ప్రతి గ్రామంలో 10 కి తక్కువ కాకుండా బెల్టుషాపులు ఉన్నాయి. ఎన్నికల వేళ బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు సాగిస్తూ యథేచ్ఛగా ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తున్నారు. వైన్షాపుల నుంచి ప్రధాన రహదారుల గుండా మద్యాన్ని తరలిస్తున్న ఏ అధికారి కూడా కన్నెత్తి చూడకపోవడం, బెల్టు షాపులపై దాడులు చేయకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తుంది. బెల్టు షాపు యజమానులు విక్రయించే మద్యానికి ఇష్టారీతిగా ధరలు నిర్ణయిస్తు ఒక్కో క్వార్టర్ను రూ.20 నుంచి రూ.50 వరకు ఎక్కువగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

నిద్రావస్థలో అధికారులు.

మండలంలో యథేచ్ఛగా బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నా,వైన్స్ షాపుల యజమానులు సిండికేట్ గా మారి వ్యాపారాలు చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీంతో సంబంధిత అధికారులు తీరుపై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తేరుకుని సిండికేట్ వ్యవస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుని బెల్టు షాపులను పల్లెల్లో మూసివేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బీజేపీని అభ్యర్థిని గెలిపించాలి

బీజేపీ నేత కాళీ ప్రసాద్

మాట్లాడుతున్న కాళీ ప్రసాద్

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల ఎమ్మెల్యే కంటెస్టెంట్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణంలో బూత్ విజయసంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలు మోసం చేస్తోందని దుయ్యబట్టారు. కేసీఆర్ పదేళ్లు చేసిన తప్పులను కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఒక నాలుగు నెలల్లోనే చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం, కోశాధికారి మంతెన సంతోష్, బూత్ అధ్యక్షులు వెల్దండి హేమంత్, మరాఠీ నర్సింగా రావు, ముత్యాల దేవేందర్, దామ సతీష్, బిరం రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాణాలో డాన్స్ పై ఎస్పీ సీరియస్

- ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ పై వేటు
- ఎస్సై వీఆర్ కు, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్

అక్షర దర్బార్, భూపాలపల్లి ప్రతినిధి: మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఉదయం ఓ రాజకీయ పార్టీ నేత డాన్స్ చేసిన ఘటనలో పీఎస్ ఇన్చార్జిగా ఉండి, విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనలో మహాదేవ్ పూర్ సబ్ ఇన్ స్పెక్టర్ ప్రసాద్ ను (వెకెన్సీ రిజర్వు)కు బదిలీ చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్పీ ప్రజల కోసం పనిచేయాల్సిన పోలీసులు తప్పు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహించొద్దని అన్నారు. ప్రజల్లో పోలీసు శాఖపై ప్రతిష్ఠ పెంచే విధంగా ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

మద్దతు ధరకు విక్రయించాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : యాసంగి ధాన్యం కనీస మద్దతు ధరకు విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. సోమవారం తాడిచర్ల మండలంలోని వల్లెంకుంట మల్లారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా 189 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ రకం రూ.2,203, బి గ్రేడ్ రకానికి రూ.2183 మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

పరిష్కారం చూపాలి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

సింగరేణి అధికారులతో కలెక్టర్ భవేష్ మిశ్రా

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి పట్టణంలో నీటి సమస్య ఉన్న వార్డుల్లో తాగునీటి సరఫరాకు తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మునిసిపాలిటీ, సింగరేణి అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ త్రాగునీరు సమస్య అధికంగా ఉన్న కాలనీలను గుర్తించి గతంలో సింగరేణి పైప్ లైన్ ల ద్వారా నీటి సరఫరా చేసినట్టుగా ఈ రెండు నెలలు కూడా త్రాగు నీరు అందించాలని ఇందుకనుగుణంగా సింగరేణి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సింగరేణి అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తిన పైప్ లైన్ ద్వారా గోదావరి నీరును అందించుటకు మా తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, వెంకటేశ్వర్లు, సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు

స్టేషన్ లోనే దొరికిన ఎస్సై

అక్షర దర్బార్, హనుమకొండ, ఆసిఫాబాద్ : ప్రభుత్వ ఉద్యోగులపై ఎప్పటికప్పుడు ఏసీబీ అధికారులు నిఘా పెడుతున్నా ఆయా శాఖల్లో సిబ్బంది భయం లేకుండా బహిరంగంగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఏసీబీ అధికారులు పట్టుబడ్డప్పుడు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. చాలా సందర్భాల్లో ఉద్యోగులు తప్పించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా ఇద్దరు ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖకు చిక్కి కటకటాల పాలయ్యారు. ఇందులో ఒక ఎస్సై పోలీస్ స్టేషన్ లోనే అడ్డంగా దొరికారు.

రూ.20వేలు తీసుకుంటూ డిపో మేనేజర్

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఓ హోటల్లో లంచం తీసుకుంటూ ఏసీబీ కి హుజురాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీకాంత్ పట్టుబడ్డాడు. ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రవీందర్ హుజురాబాద్ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అతడి అల్లుడు చనిపోవడంతో విధులకు హాజరు కాలేదు. దీంతో అతడు విధులు సక్రమంగా నిర్వహించలేదని చార్జి మెమో ఇచ్చారు. ఈ చార్జిమెమోను తొలగించడానికి డ్రైవర్ నుంచి మేనేజర్ లంచం డిమాండ్ చేశాడు. ఇందుకోసం ఇది వరకే డిపో మేనేజర్ శ్రీకాంత్ కు రూ.10వేలు

ఏసీబీకి పట్టుబడిన డిపో మేనేజర్

రవీందర్ ఇచ్చాడు. మరో రూ.20వేలు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను డ్రైవర్ సంప్రదించాడు. వారు ఇచ్చిన సూచనల మేరకు సోమవారం హోటల్ కు మేనేజర్ ను పిలిపించాడు. హోటల్ లో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

రూ.25వేలతో చిక్కిన ఎస్సై

పనిచేస్తున్న పోలీస్ స్టేషన్ లోనే లంచం తీసుకుంటూ ఎస్సై అడ్డంగా దొరికారు. ఆసిఫాబాద్ లో ఎస్సైగా పనిచేస్తున్న టి.రాజ్యలక్ష్మిని ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ గ్రామానికి చెందిన యోహియా ఖాన్ కు ఓ కేసు విషయంలో స్టేషన్ బెయిల్ ఇవ్వడంతో పాటు,

ఏసీబీకి పట్టుబడిన ఎస్సై

వాహనాన్ని వదిలపెట్టాలంటే రూ.40వేలు లంచం ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు అవినీతి నిరోదక శాఖ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా రూ.25వేలు సోమవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజ్యలక్ష్మికి ఇస్తుండగా అక్కడే మాటువేసిన అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

సీబీఐ కస్టడీ కాదు
బీజేపీ కస్టడీ..

ఎమ్మెల్సీ కవిత

అక్షర దర్బార్, ఢిల్లీ: సీబీఐ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. ఏడేళ్ల జైలు శిక్ష కన్నా తక్కువ పడే కేసుల్లో అరెస్టు చేయొద్దనే నిబంధనలు ఉన్నాయని, వెంటనే బెయిల్ మంజూరు చేయాలని ఆమె కోరారు. ఈ మేరకు ఆమె తరపు న్యాయవాది కోర్టులో పిటిషన్దాఖలు చేశారు. పిటిషన్ స్వీకరించిన కోర్టు, ఈనెల 20లోపు కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు ఇచ్చింది. దీనిపై 22న విచారణ జరుపుతామని న్యాయమూర్తి తెలిపారు. మరోవైపు కోర్టు ప్రాంగణంలో మీడియాతో కవిత మాట్లాడటంపై ఆమె తరపు న్యాయవాది మోహిత్రావును న్యాయమూర్తి ప్రశ్నించారు. కోర్టు ఆవరణలో మాట్లాడవద్దని ఆమెకు సూచించాల్సిందిగా న్యాయమూర్తి ఆదేశించారు. ఒకవేళ మాట్లాడాలనుకుంటే కోర్టు వెలుపల మాట్లాడాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవితను ఈడీ కస్టడీ నుంచి సీబీఐ ఆధీనంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. సీబీఐ కస్టడీ ముగియడంతో సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా, ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కవితను మరోసారి తిహార్ జైలుకు తరలించారు. ఈ క్రమంలోనే కవిత బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

లిక్కర్ స్కామ్ తో నాకు సంబంధం లేదు

లిక్కర్ స్కామ్ తో తనకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కోర్టు ఆవరణలో ఆమె మాట్లాడుతూ తనకు ఎలాంటి ఆర్థిక లబ్ధి చేకూరలేదన్నారు. అధికారులు అడిగిందే రెండేళ్లుగా అడుగుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. సీబీఐ కస్టడీ కాదని బిజెపి కస్టడీ అని విమర్శించారు. బయట బిజెపి వాళ్లు చేసిన ఆరోపణలోనే లోపల అధికారులు అడుగుతున్నారని చెప్పారు. మరోవైపు కవితను కలిసేం దుకు ఆదివారం ఆమె సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆమె భర్త అనిల్ ఢిల్లీ వెళ్లారు. అధికారుల అనుమతితో కవితతో కేటీఆర్, అనిల్ మాట్లాడారు.

వడ్డీ వ్యాపారులు ప్రజలను
వేధిస్తే కఠిన చర్యలు

ఐజీ ఏవీ రంగనాథ్

అక్షర దర్బార్, హైదరాబాద్ : వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్టీజోన్–1 ఐజీ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి వేధింపులకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. డబ్బు చెల్లించని వారి నుంచి బలవంతంగా ఇల్లు, పొలాల పత్రాలను తీసుకుంటున్నట్టుగా ఫిర్యాదులు అందడంతో ఆదివారం రంగనాథ్ స్పందించారు. మల్టీజోన్–1 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు, సంస్థల ప్రాంగణాల్లో జిల్లాల ఎస్పీలు సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఐజీ ఆఫీసు నుంచి ప్రెస్ నోట్ విడుదల చేశారు. దాడుల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్లు, సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదు, బంగారం, విలువైన డాక్యుమెంట్లు, చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే దాడులు చేపట్టామని రంగనాథ్ వెల్లడించారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం.

అక్షర దర్బార్, రేగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ ఇంటింటి ప్రచారాన్ని చేపట్టింది. సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వరంగల్ అభ్యర్థి అరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. అరూరి రమేష్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెండల రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేశం, నాయకులు కౌడగాని రాకేష్ పాల్గొన్నారు.

సమస్య ఏదైనా ధైర్యంగా
ఫిర్యాదు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 11 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేయాలని, ఆయా సమస్యలపై చట్టపరంగా తగిన చర్యలు ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

పోలీస్ సిబ్బంది, కుటుంబాలకు సురక్షిత మంచినీరు అందించడానికి ఆర్ఓ వాటర్ ప్లాంటును సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కిరణ్ కరే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, డీపీవో ఏవో ఫర్హానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, రిజర్వు ఇన్ స్పెక్టర్లు కిరణ్, రత్నం, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

కేటీఆర్ ను కలిసిన నేతలు

అక్షర దర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ను ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు సోమవారం హైదరాబాద్ లో కలిశారు. వరంగల్ సీటును గెలవాలని కేటీఆర్ వారికి సూచించారు. వరంగల్ పార్లమెంట్ సభ్యుడు సుధీర్ కుమార్, మాజీ మంత్రి ఎర్రబె ల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, గండ్ర వెంకట రమణా రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్, తాటికొండ రాజయ్య, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారి, పోచంపల్లి శ్రీనివాస్ కేటీఆర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

కేటీఆర్ ను కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు